సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,29 అక్టోబర్ 2024 8 పేజీలు

# 1న పెన్షన్ల పంపిణీకి సిద్ధంకండి

**- పిఎం విశ్వకర్మయోజన దరఖాస్తులను పునఃపరిశీలన చేయండి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** నవంబరు మాసపు పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఈనెల 30వ తేదీనే సంబంధిత సిబ్బంది బ్యాంకు నుంచి సొమ్ము డ్రాచేసి పంపిణీకి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో పెన్షన్ల పంపిణీ, స్కిల్ సెన్సెస్, పిఎం విశ్వకర్మయోజన, సచివాలయ సర్వీసులు తదితర అంశాలపై కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అక్టోబరు 31వ తేదీ దీపావళి పండుగ సందర్భంగా సెలవుదినం అయినందున నవంబరు ఒకటవ తేదీన పెన్షన్ల పంపిణీకి ఎటువంటి ఇబ్బంది లేకుండా అక్టోబరు 30నే సంబంధిత పెన్షన్ సొమ్ము సంబంధిత

- తరువాయి 2లో..

## మౌలిక వసతుల కల్పనే

# కూటమి ప్రభుత్వ ధ్యేయం

**-రూ.20 లక్షల వ్యయంతో 3 సిసి రోడ్లకు శంఖుస్థాపన**
**- రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పార్ధసారధి**



**నూజివీడు,మేజర్‌న్యూస్:** గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. సోమవారం నూజివీడు మండలం అన్నవరంలో మహాత్మాగాంధీ ఉపాధిహామీ కింద రూ. 20 లక్షలు వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్ల పనులకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి శంఖుస్థాపన చేశారు. వీటిలో నందిపాము నాగేశ్వరరావు ఇంటి నుండి నందిపాము షద్రక్ ఇంటివరకు రూ. 5లక్షలతో షేక్‌తురావాలిఇంటినుండి సోము కోటి వీరరాఘవులు ఇంటివరకు రూ. 10లక్షలతో, మందపాటి నాగేంద్రడు ఇంటి నుండి షేక్ భాషా ఇంటివరకు రూ. 5లక్షలతో సిసి రోడ్లపనులకు శంఖు స్థాపన చేశారు. తొలుక గ్రామస్థులు రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధికి హారతిఇచ్చి స్వాగతం పలికారు. ఈసందర్భంగా గ్రామంలో రాష్ట్రమంత్రి కొలుసు పార్ధసారధి మొక్కులు నాటారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలతోపాటు గ్రామాల్లో మౌలిక వసతులకల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ నుంచి పెద్దఎత్తున నిర్వహించుకు న్నామన్నారు. ఆసందర్భంగా జిల్లా వ్యాప్తంగా సుమారు రూ. 120 కోట్ల విలువైనపనులకు శంఖు స్థాపన చేశామన్నారు. ఈ పనులన్నీ వచ్చే జనవరికి పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధిచేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఐదుమేజరు

- తరువాయి 2లో..

## ఆయుధ కర్మాగార నిర్మాణంతో

# నష్టం లేదు

**- గిరిజనుల అభిప్రాయాన్ని గౌరవిస్తాం : బాలరాజు,బొరగం**

**మా ప్రాంతంలో వద్దు - ఇక్కడి నుండి వెళ్లేది లేదు- అధికారుల వివరణ - అగిపోయిన గ్రామ సభ**







**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** నేవీ ఆయుధ కర్మాగారం నిర్మాణానికి గిరిజనుల అభిప్రాయాన్ని గౌరవిస్తామని పోలవరంశాసనసభ్యులుచిర్రిబాలరాజు వెల్లడించారు. సోమవారం వంకవారిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంవద్ద సర్పంచ్ కుంజా పార్వతి అధ్యక్షతన నేవీ ఆయుధ కర్మాగారం నిర్మాణ అభిప్రాయ సేకరణ గ్రామసభను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం శాసనసభ్యులు చిర్రిబాలరాజు పాల్గొన్నారు.

కార్యక్రమంలో స్థానిక గిరిజనులనుండి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చిర్రిబాలరాజు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈప్రాజెక్టు వలన స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయని ఉపాధి కల్పన ఉంటుందని పేర్కొన్నారు. ఆయుధ కర్మాగారం అనగానే గిరిజనులు భయాందోళన చెందుతున్నారని అటువంటి భయాలకు తావులేదని అన్నారు. నేవీ కర్మాగారం మన ప్రాంతానికి రావడంఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కర్మాగార నిర్మాణంలో స్థానిక గిరిజనులు తమ సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. అయితే గిరిజనులు తమ ప్రాంతానికి నేవీ యుద్ధ సామ్రాగ్రి కర్మాగారం

- తరువాయి 2లో..

# విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లు

**- ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థల్లో 120 ఏర్పాటు**



**నరసాపురం,మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారులకు ప్రతినెల రీడర్స్ వచ్చి ఎంత వాడుకున్నామో బిల్లులుతీసే పద్ధతి ప్రస్తుతం కొనసాగుతుంది. మారిన టెక్నాలజీని ఉపయోగించి రాష్ట్రవ్యాప్తంగాబిల్లులుతీసేపని లేకుండా ఆటోమేటిగ్గా జనరేట్ అయిపోయే స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఏపీ డీసీఎల్ ఆదాని గ్రూప్‌కు సంబంధించిన ఉద్యోగులు నరసాపురంలో మీటర్లు బిగించేపనిలో ఉన్నారు. సెల్ఫోన్ రీఛార్జ్ వలే పోస్ట్ పెయిడ్, ప్రీపెయిడ్ చిప్‌లను ఈ మీటర్లలో ఏర్పాటు చేస్తారు. నెలకు ఎన్నియూనిట్లు వాడుకుంటామో దానికి తగ్గట్టుగా ముందుగానే రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. రీఛార్జ్ అయిపోయిన వెంటనే కరెంట్‌కూడా ఆగిపోయే

- తరువాయి 2లో..

# ఎమ్మెల్సీ అభ్యర్ధిని మంచి మెజారిటీతో గెలిపిద్దాం

**- సభ్యత్వం నమోదులో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవాలి**
**- మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక యస్ – కన్వెన్షన్ హాల్లో పాలకొల్లు నియోజకవర్గం గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటు నమోదు, తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదుపై నియోజవర్గ స్థాయి తొలికార్యకర్తల సమావేశంలో మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రివర్యులు అంజలి ఘటించారు. మాతెలుగు తల్లి మల్లెపూదండ ప్రార్ధన గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదులో కలిసికట్టుగా పనిచేసిమంచి మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఇప్పటి వరకు 50 శాతం నమోదు అయిందని తక్కువ సమయం ఉన్నందున పట్టభద్రుల ఓట్ల నమోదు నూటికి నూరు శాతం పూర్తి చేయాలాన్నారు .ప్రతి గడపకు వెళ్ళి పట్టభద్రుల ఓటు నమోదు ఆఫ్ లైన్లో గాని ఆన్లైన్లో గాని ఓటు నమోదు చేయించాలన్నారు. ఓటు నమోదు

- తరువాయి 2లో..



# ఎమ్మెల్సీ అభ్యర్థిని మంచి మెజారిటీతో గెలిపిద్దాం

**మొదటిపేజి తరువాయి**

ప్రక్రియ విజయ వంతం చేసుకుంటేనే గెలుపు విజయవంతం అవుతుందన్నారు.ఇప్పుడు జరుగుతున్న ఎమ్మెల్సీ గెలుపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది అవుతుందన్నారు. చంద్రబాబుకు తోడుగా జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని, ఇద్దరికీ తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళుతున్నామన్నారు.గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో రాక్షస,నిరంకుశ పాలనలో భయభ్రాంతులకు అంతా లోనయ్యామన్నారు. 65 ఏళ్ళ వయసులో చంద్రబాబు నాయుడు అక్రమంగా జైల్లో పెట్టి మౌలిక సదుపాయాలు లేకుండాకనీసంఫ్యాన్‌లేకుండా చేశారన్నారు. సామాన్య వ్యక్తి నుండి చంద్రబాబు వరకు ఎన్నో ఇబ్బందులు పడ్డామని, ప్రజలు బాగా అర్థం చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు,మాజీ శాసన మండలి సభ్యులు అంగర రామ్మోహన్, పాలకొల్లు నియోజకవర్గం పరిశీలకులు పెచ్చెట్టిచంద్రమౌళి, నాయకులు జీవి,పెచ్చెట్టిబాబు,మామిడిశెట్టి పెద్దిరాజు ,కోడి విజయభాస్కర్,బొప్పన హరి కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

# దళారుల మాటలు నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దు





ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్, అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్ర రావు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమమును నిర్వహించినారు.

ఎస్పీకి ఇచ్చిన పిర్యాదిలో ఒక వ్యక్తి వారికి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 8లక్షలు డబ్బులు వసూలు చేసి ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోమని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు కొరకు దళారులు మాటలు నమ్మి మోసపోవద్దని గతములో కూడా ప్రజలకు అవగాహన కలిగించే విధముగా తెలియ చేసిన ప్రజలు ఆశతో ప్రభుత్వ ఉద్యోగాల కొరకు దళారులు మాటలు నమ్ముతున్నారు అన్నారు.కైకలూరు మండలం నుంచి ఒక వ్యక్తి తన భార్యతో పాటుగా లేవలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని జిల్లా ఎస్పీ గమనించి ఫిర్యాది దారిని వద్దకు జిల్లా ఎస్పీ వెళ్లి అతనికి కలిగిన బాధలను గ విచారణ చేశారు, ఫిర్యాదుదారుడు భార్యపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిని అడిగితే దానికి సదరు గ్రామ పెద్ద ఫిర్యాదిని చేతబడి చేస్తున్నాడని ప్రచారం చేసి హింసించిన దానిపై జిల్లా ఎస్పీ ని స్వయంగా కలిసి ఫిర్యాదు చేసినాడు

జిల్లా ఎస్పీ వెంటనే కైకలూరు రూరల్ సిఐ తో ఫోన్లో మాట్లాడి అతనికి వెంటనే న్యాయం చేయాలని ఆదేశాలు ఇచ్చినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ చేతబడులు అనే మూఢనమ్మకాలను ప్రజలు నమ్మవద్దని ఆధునిక ప్రపంచంలో ఎంతో ముందంజుకు వెళుతున్న ఇంకా పల్లె సీమలలో చేతబడులు పట్ల అపనమ్మకాలు ఏర్పరచుకుని ఎదుటివారిని హింసించడం జరుగుతుందని అలా ఎవరన్నా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు

ఈ కార్యక్రమానికి వచ్చిన సుమారు 53 ఫిర్యాదులు అన్నింటి పై సత్వరమే చట్ట ప్రకారం ఫిర్యాదిదారులు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ , అదనపు ఎస్పీ అడ్మిన్ ఫోన్ లో మాటలాడి అధికారులకు ఆదేశాలు ఇచ్చినారు.జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు ఏలూరు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదిదారు లకు భోజన సదుపాయాలను శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయించి ప్రజలకు భోజన సదుపాయం కల్పించి నందుకు కృతజ్ఞత లను తెలియ చేశారు.

# కన్న తల్లిపై కనికరం చూపని కఠినాత్ములైన కొడుకు,కోడలు, మనవడు







జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ : వృద్ధురాలని కూడా అని చూడకుండా, కన్నతల్లి అనేపేగుబంధం చూడకుండా,మానవత్వం లేకుండా వండుకున్న అన్నం కూడా తినకుండా అత్తని ఇంటిలో నుంచి బయటికి గెంటేసిన దురదృష్టకరఘటనజరిగింది.జంగారెడ్డిగూడెంమండలం నాగులగూడెం లో ఈ దారుణం చోటుచేసుకుంది. మానవత్వం లేని కొడుకు, కోడలు, మనవడు ఈ దారుణానికి వడి కట్టారు.తానంకి వెంకయ్య అనే అమ్మకు ఇద్దరు కుమారులు ఉండగా చిన్న కోడలు,కొడుకు, మనవడు ఇంటిలో నుంచి భర్త లేని వృద్ధురాలిని బయటికి నెట్టేసి, సామగ్రి బయటికి గిరాటు కొట్టారు.

పరారీలో కుటుంబ సభ్యులు..సంఘటన స్థలానికి చేరుకున్న లక్కవరం పోలీసులు రెవెన్యూ అధికారులు.

వృద్ధురాలని ఇంటిలోకి పంపిన అధికారులు..కొడుకులు,కోడళ్ళపై ఆర్డీవో- తాసిల్దార్- సర్కిల్ ఇన్స్పెక్టర్- సీరియస్‌అయ్యారు.

ఆర్డీవో కోర్టుకు హాజరుకావాలని నోటీసులుఇచ్చారు.

జంగారెడ్డిగూడెం మండలం నాగులగూడెంలో తల్లిని బయటికి గెంటేసిన ఘటన పై స్పందించిన అధికారులు.నాగులగూడెం గ్రామానికి చేరుకుని వృద్ధురాలిని బయటికి నెట్టి వేసిన అదే ఇంటిలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.ఇటువంటి ఘటనలు చాలా బాధాకరమని, కన్నతల్లినీ ఇలా బయటికి నెట్టివేయడం చాలా బాధాకరమైన విషయం అని అధికారులు అన్నారు.మరోసారి తల్లిని బయటికి నెట్టి వేసినట్లు ఫిర్యాదు వస్తే కొడుకులపై కోడలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## 1న పెన్షన్ల పంపిణీకి సిద్ధంకండి

**మొదటిపేజి తరువాయి**

సిబ్బంది బ్యాంకుల నుండి డ్రాచేసుకొని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సాధ్యమైనంత మేరకు నవంబరు ఒకటవ తేదీనే పెన్షన్లు నూరుశాతం పంపిణీ పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఏకారణం చేతనైనా పంపిణీ కాకపోతే 2వ తేదీన తప్పనిసరిగా పూర్తిచేయాలన్నారు.ఏమాసపు పెన్షన్‌ఆమాసంలోనే తీసుకోవాలన్నారు. 3 నెలలు వరుసగా పెన్షన్ పొందకపోతే వాటిని తొలగించడం జరుగుతుందని, తిరిగి ధరఖాస్తు చేసుకోవాల్సి వుంటుందన్నారు. ఇటీవల పలువురు సిబ్బంది బదిలీలు జరిగిన నేపథ్యంలో ఫెన్షన్ మ్యాపింగ్ మంగళవారం కల్లా పూర్తిచేసి పంపిణీ చేసే సిబ్బంది వివరాలు ఆన్ లైన్లో నమోదు చేయాలన్నారు. పిఎం విశ్వకర్మయోజన కింది జిల్లాలో 72,873 ధరఖాస్తులు అంతాయని,వాటిని 15,185 మందిని సిఫార్సు చేయడం జరిగిందన్నారు. తిరస్కరించబడిన ధరఖాస్తులను పునఃపరిశీలన చేసి నివేదికను ఆన్ లైన్లో పొందుపరచాలని యంపిడివోలను కలెక్టర్ ఆదేశించారు. సచివాలయ సిబ్బంది హాజరు, సర్వీసులపై ఈ సందర్భంగా సమీక్షించారు. వివిధ సర్వీసుల కింద వసూలు చేసిన సొమ్ము ప్రభుత్వ ఖాతాలో జమచేయకుండావారివద్దేఎక్కువరోజులుఉంచుకుంటే ఫైనాన్షియల్ కోడ్ కింద వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి డా.ఆర్.విజయరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**మొదటిపేజి తరువాయి**

ప్రాజెక్టులలో చింతలపూడి ఎత్తిపోతుల పథకం ఒకటని, రాబోయే రోజుల్లో ప్రాజెక్టును పూర్తిచేసి గోదావరి జలాలను కాల్వలగుండా పంపే ఏర్పాటును చేస్తామనిమంత్రితెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు బి.సుబ్బారావు,స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుధ కర్మాగార నిర్మాణంతో నష్టం లేదు

**మొదటిపేజి తరువాయి**

నిర్మించవద్దు అంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తామంతా ప్రాజెక్టు వలన సర్వంకోల్పోతామని మిగిలిన గిరిజనులు రోగాలబారిన పడే అవకాశం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నోఏళ్లుగా నివాస ముంటున్న ప్రాంతాలను వదిలే ప్రసక్తే లేదని తామిచ్చే తీర్మానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి పంపాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. తతనంతరం ఎమ్మెల్యే స్థానిక గిరిజన, రైతుల నుండి సంతకాల సేకరణ చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తానని హామీ ఇస్తూ ప్రాజెక్టు నిర్మాణంపై పునరాలసించాలని విజ్ఞప్తి చేశారు.ట్రైకార్ చైర్మన్‌బొరగంశ్రీనివాస్‌లు మాట్లాడు తూ గిరిజనులు ఎవరు నష్టపోకుండావారి కోరికల మేరకు అన్ని సౌకర్యాలు కల్పించి ఆదుకుంటామని తెలిపారు. అధికారులు ఇచ్చిన వివరణకు గిరిజనులు అభ్యంతరం చెప్పడంతో గ్రామసభ ఆగిపోయింది. అయితే మరోసారిగిరిజనులతో గ్రామసభ నిర్వహి స్తామని అంతా పునరాలోచించుకోవాలని ఎమ్మెల్యే బాలరాజు మరోసారి విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో తాసిల్దార్ సందీప్‌గౌడ్, ఎంపీడీవో వెంకటలక్ష్మి, డిఎస్పి వెంకటేశ్వర రావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ఎస్సై పి.నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కుంజ చిన్నరాముడు,వంకారామకృష్ణ,మడకం వెంకటేశ్వరరావు, తెల్లం దుర్గారావు, మడకం శేషారావు, గిరిజనులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లు

**మొదటిపేజి తరువాయి**

అవకాశం ఉన్నది. ప్రస్తుతానికి పోస్ట్ పెయిడ్, ప్రీపెయిడ్ రెండు కొనసాగుతాయని నిర్వాహకులు చెబుతున్నప్పటికీ రాబోయే కాలంలో కరెంట్ బిల్లులు ముందుగానే చెల్లించవలసి వస్తుందని,పరిశీలకులు చెప్తున్నారు. నరసాపురం పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థల్లో ఇప్పటికే120స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేశారు.

మొదటి విడతలో ప్రభుత్వ కార్యాలయాలు,వ్యాపార సంస్థల్లో బిగించిన తర్వాత రెండో విడతలో గృహాలకు కూడా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తారు. నరసాపురం మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు,పంచాయతీ భవనాలకు మీటర్లు ఏర్పాటు చేస్తున్నారు.మూడు నెలల కాలంలో అందరికీ మీటర్లు ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు చెప్తున్నారు. మొగల్తూరు మండలంలో మరో రెండు రోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు.

# మెను ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం

**– జెడ్పి బాలుర పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెల్లడి**



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్:** జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ప్రభుత్వ ప్రభుత్వ మెను ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందుతుందని పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సీ హెచ్ సత్యనారాయణ వెల్లడించారు.సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో మధ్యాహ్న భోజన పథకం మెను ను పరిశీలించారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ స్థానిక డిగ్రీ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేసి పాఠ శాల అభివృద్ధికి కమిటీతోడ్పాడాలని పలుసూచనలు జారీచేసినట్లు వెల్లడించారు. ఇటీవల కాలంలో కొంత మంది వ్యక్తులు వారి స్వప్రయోజనాల కోసం పాఠ శాల ప్రతిష్టకు భంగం కల్పిస్తున్నారని చైర్మన్ మండి పడ్డారు. ఒక పాఠశాల చైర్మన్‌గా పాఠశాలలో జరిగే ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నని తెలిపారు. పాఠశాలలో కొన్ని వస్తువులు (స్క్రాప్) బయటకు వెళ్లినట్లు కొంతమంది ప్రచారం చేస్తున్నారని అటువంటి ప్రచారాలని కమిటీ తరుపున తిప్పి కొడుతున్నామని వెల్లడించారు ్.మావేశంలో కమిటీ వైస్ చైర్మన్ టి.అంజలి సభ్యులు టి.మురళి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కూలిన భవనం పైకప్పు - గాయపడిన మహిళ

**– శిధిలాల కింద ద్విచక్రవాహనాలు**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం పట్టణంలో సోమవారం శిథిలావస్థకు చేరుకున్న ఒక షాపింగ్ కాంప్లెక్స్ పైకప్పు ఒక్కసారిగా కూలిపోవడంతో అక్కడే వ్యాపారం చేసుకుంటున్న మహిళకు గాయాలయ్యాయి. స్థానిక రేలంగి చిత్ర మందిరం సమీపంలోని 50 సంవత్సరాల క్రిందటి షాపింగ్ కాంప్లెక్స్ శిథిలావస్థకు చేరుకొని పడిపోవడానికి సిద్ధంగా ఉంది. కాలక్రమేణ శిధిలమైనప్పటికి నిర్వాహకులు దుకాణాలను అద్దెకుకు ఇస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికి పట్టించుకోని పరిస్థితి ఇది ఇలా ఉండగా ఒక్కసారిగా షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించిన పైకప్పు కూలిపోయింది. అక్కడ చిన్నపాటి వ్యాపారం చేసుకుంటున్న అన్నపూర్ణ పై శిధిలాలు పడటంతో ఆమెకు తలికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి మహిళను వైద్యం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. రెండు ద్విచక్రవాహనాలు శిధిలాల కింద ఉండిపోయాయి. సమాచారం తెలుసుకున్న పోలీస్, మున్సిపల్, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జేసీబీ సహాయంతో శిధిలాలను తొలగించారు. ఘటన జరిగిన సమయంలో అక్కడ ఎవ్వరూ పెద్దగా సంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

## విజేతలను సత్కరించిన జిల్లా ఎస్పీ నయీం అస్మి




**తాడేపల్లిగూడెం/గుంటూరు,మేజర్ న్యూస్:** గుంటూరులో ఆదివారం జరిగిన ఐదవ మాస్టర్స్ ఇంటర్ డిస్టిక్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్ 2024 స్విమ్మింగ్ పోటీల నందు పశ్చిమగోదావరి జిల్లా పోలీస్ శాఖ తరపున పాల్గొన్న డిసిఆర్బి హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ 400 మీటర్లు ఫ్రీ స్టైల్ లో గోల్డ్ మెడల్, 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ లో గోల్డ్ మెడల్ సాధించారు. తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన కానిస్టేబుల్ డి.అనిల్ కుమార్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో గోల్డ్ మెడల్ మరియు 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ లో సిల్వర్ మెడల్ సాధించారు. డీఎస్పీ ఆఫీసులో పనిచేస్తున్న కానిసే ్టబుల్ యస్.శ్రవణ్ కుమార్ 100 మీటర్ల బటర్ఫ్లై ఈవెంట్లో సిల్వర్ మెడల్ సాధించారు. వీరిని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్., అదరపు ఎస్పీ వి.భీమారావు మంచి ప్రతిభకనబరిచిన వీరి ముగ్గురిని అభినందించారు.

## అద్దె భవనంలోకి ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం

**కామవరపుకోట,మేజర్ న్యూస్:** ప్రస్తుతం అద్దె భవనంలో నిర్వహించబడుతున్న కామవరపుకోట ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని అన్ని సౌకర్యాలతో కూడిన వేరొక అద్దె భవనంలోకి మార్పు చేసేందుకు ఏర్పాట్లు చేశామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఆర్.వి .నాగరాణి తెలిపారు. అనుకూలమైన అద్దె భవనం దొరికిన వెంటనే పాత భవనం ఖాళీ చేసి కొత్త భవనంలోకి సదరు వసతి గృహాన్ని మార్చడం జరుగుతుందన్నారు.

# సమస్యలు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలి - ఆర్డిఓ దాసిరాజు



**నర్సాపురం,మేజర్న్యూస్:** వివిధ ప్రాంతాల నుండి అనేక సమస్యలపై అధికారులపై నమ్మకంతో మన దగ్గరకు వస్తున్నారని సమస్యలు శాశ్వత పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని ఆర్డీవో దాసి రాజు అన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఆయన పాల్గొని ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వీకరించారు.

మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన చిన్న రైతు పులకాండం రామకృష్ణ పరమహంస తనను చాలా కాలంగాభూస్వాములు వేధిస్తున్నారని, గతంలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని వినతి పత్రం అందించారు. తనకు రెండు ఎకరాల సొంత భూమి మొగల్తూరు డ్రైన్ ను ఆనుకుని ఉన్నదని తన పొలం గట్టుకు వెళ్లేందుకు కూడా భూస్వాములు ఆటంకం కల్పిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పొలం అమ్మకపోతే చంపుతామని బెదిరించినట్లు కూడా ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు రక్షణ కల్పించాలనిరామకృష్ణ కోరారు. ఆర్డీవో స్పందిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, డ్రైన్స్ శాఖ అధికారులను ఆదేశించారు.

## చదరంగం పోటీలలో ఛాంబర్స్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** బీవీ రాజు డిగ్రీ కళాశాల భీమవరంలో అంతర్ కళాశాలల చదరంగ పోటీల్లో ఛాంబర్స్ కళాశాల విద్యార్థినిలు ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారని, దీనిని ఆదికవి నన్న యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ జి.సుధాకర్ చేతులమీదుగా అందుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. వెంకటేశ్వరరావు తెలియజేశారు. టీమ్ విజేతలు ఏ.గగన, ఎం. ప్రసన్న, ఆర్.ఎల్. హర్షిత, ఈ.ఎస్.ఎస్. సాత్విక, కె.వి.ఎస్. సూర్య ప్రియ.కళాశాల చైర్మన్ కె.వి నరసింహారావు ,అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఏ.బి.ఎస్ మూర్తి , ఎన్.సీతారామారావు , ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వరరావు,కళాశాల పిడి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు విజేతలను అభినందించారు.

## 30న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ మేళా

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్,జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (స్కిల్ హబ్),ఏలూరు జిల్లా బుట్టాయగూడెం, నందు ఈ నెల 30వ తేదీ బుధవారం జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఇంచార్జి వాడపల్లి కిషోర్ తెలిపారు. ఈ జాబ్ ఫెయిర్ నందు పొట్లం రిటైల్,లగ్జరీ ల్యాండ్ లార్డ్ యూనివర్సల్ ప్రాజెక్ట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటరని, సుమారు 180 మంది నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశలు కల్పించడం జరుగుతుందని, ఈ జాబ్ మేళాకు 10వ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, డిగ్రీ, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-30సం.లు వయసుగల వారు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు9182342688, 9666322032ను (998885 3335-టోల్ ఫ్రీ)ఈజాబ్ మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయడేటా,సర్టిఫికెట్స్ నకలతో ఆయన తెలిపారు.

## బిసి సంక్షేమ గృహాలకు డైట్ చార్జీలు విడుదల

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ బిసి సంక్షేమ గృహాలకు డైట్ చార్జీలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రెండు విడతలలో బడ్జెట్ విడుదల చేసిందని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఆర్ వి నాగరాణి తెలిపారు. సదరు మొత్తాన్ని వెండర్స్ యొక్క ఖాతాల్లో జమ చేయుట జరిగిందన్నారు. ప్రస్తుత క్వార్టర్ కు సంబంధించి డైట్ బిల్లులను సంబంధిత డ్రాయింగ్ అధికారుల ద్వారా అప్లోడ్ చేశామన్నారు .ప్రభుత్వం నుండి సదరు నిధులు కూడా మంజూరైన వెంటనే వెండర్స్ ఖాతాల్లో జమ చేయబడతాయన్నారు. జిల్లాలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో డైట్ బిల్లుల సమస్య ఏమీ లేదని ఆమె స్పష్టం చేశారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం - రక్తదానం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో సోమవారం రక్తదానం నిర్వహించారు. ఈ శిబిరాన్ని డీఎస్పీ మురళీకృష్ణ ప్రారంభించారు. వై యన్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 40 మంది రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కనకారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఆపదలో ఉన్న ఎంతోమందికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని దానం చేయటం ద్వారా వ్యక్తి ఆరోగ్యంగా ఉంటారని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ యాదగిరి రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. పట్టణ ఎస్ఐలు ముత్యాలరావు, జయలక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ పి ఓ యస్ యాకోబు, సునీల్తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మళ్లీ ఫిర్యాదులు రాకుండా పరిష్కారం చూపాలి

– పీజీఆర్ఎస్‌కు 174 వినతులు : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్:** మళ్లీ మళ్లీ ఫిర్యాదులు రాకుండా ప్రజలు సమర్పించే వినతులకు నాణ్యమైన రీతిలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి ఆమె వినతులను స్వీకరించారు. పీజీఆర్ఎస్ కు 174 వినతులు వచ్చాయని తెలిపారు. ముందుగాగతవారం ప్రజలు సమర్పించిన వినతులపై అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. నిర్ణీత కాలంలో ఫిర్యాదులను పరిష్కరించాలని, మళ్లీమళ్లీ రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అవసరమైతే జిల్లాస్థాయి అధికారులు ఫిర్యాదుదారులతో మాట్లాడాలని ,పూర్వాపరాలు తెలుసుకొని సంతృప్తికర స్థాయిలో పరిష్కారం తీసుకోవాలని చెప్పారు.

– ఫిర్యాదుల్లో కొన్ని ఇలా –మొగల్తూరు మండలం పేరుపాలెం గ్రామానికి చెందిన అంద్రాజు లక్ష్మణస్వామి.ఐదుసెంట్లభూమివుందని, సరిహద్దు దారులతో వివాదం జరుగుతుందని కావున సర్వే చేసి సరిహద్దులు నిర్ణయించవలసిందిగా కోరారు. భీమవరం 38వ వార్డులో నివసిస్తున్న నాగరాజ వెంకట వరలక్ష్మి టిడ్కో గృహాల్లో ఇల్లు ఇప్పించవలసిందిగా కోరారు. పెనుమంట్ర మండలం నెలమూరు గ్రామానికి చెందిన శివకుమార్. నేను కొంత భూమిని కౌవులకు తీసుకొని పండిస్తున్నానని, కొందరు వనామి చెరువుల సాగుచేసి ఆ నీరును పంట బోధనలో వదలడం వల్ల నీరు కలుషితమై పంట నాశనం అవుతుందని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. నరసాపురం మండలం సరిపల్లి గ్రామానికి చెందిన ఎం రత్నరాజు. నత్తలోవ మురుగు కాలవ పూడిక తీయించి, తుఫాను కారణంగా మురుగు కాలవలో పడిపోయిన చెట్లను తొలగించి మురుగునీరు పోవుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి,డ్వామాపిడి డా. కేసిహెచ్ అప్పారావు,వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిఆర్ఓగా వెంకటేశ్వర్లు,టిపి గూడెం ఆర్‌డిఓగా కౌసర్ భానో

– జిల్లా కలెక్టర్‌తో మర్యాదపూర్వక భేటీ



**భీమవరం,మేజర్‌న్యూస్:**పశ్చిమగోదావరి జిల్లాడిఆర్ఓగా మొగిలి వెంకటేశ్వర్లు, తాడేపల్లిగూడెం ఆర్డీవోగా ఖతీబ్ కౌసర్ భానో పదవి బాధ్యతలు స్వీకరణ. పశ్చిమగోదావరి జిల్లాడిఆర్ఓగా మొగిలి వెంకటేశ్వర్లు, తాడేపల్లిగూడెం ఆర్డీవోగా ఖతీబ్ కౌసర్ భానో పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడనాగ రాణిని మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలమొక్కలనుఅందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి ఇరువురును అభినందిస్తూ, మంచి సేవలు అందించి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. పశ్చిమగోదావరి జిల్లా డిఆర్ఓగా పదవి బాధ్యతలు చేపట్టిన మొగిలి వెంకటేశ్వర్లు డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డిఆర్ఓ గా పనిచేస్తూ బదిలీపై పశ్చిమగోదావరి జిల్లాకు విచ్చేశారు. తాడేపల్లిగూడెం ఆర్డీవోగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీమతి ఖతీబ్ కౌసర్ భానో డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం డివిజన్ ఆర్డీవోగా పనిచేస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం డివిజన్‌కు కేటాయించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ను కలిసిన సందర్భంలో కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి ఉన్నారు.

## రహదారి మరమ్మత్తు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



పెంటపాడు,మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో జరుగుతున్న రోడ్డు మరమ్మతు పనులను శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పరిశీలించారు. సోమవారం పెంటపాడు మండలం ప్రత్తిపాడు నుండి కృష్ణయపాలెం వరకు జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనుల నాణ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రోడ్డు వేయకపోగా కనీసం గుంతలను సైతం పూడ్చలేదని ప్రధాన రహదారులని చిత్రమయ్యాయని కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో వీలైనన్ని రోడ్లను నిర్మాణంతోపాటు బాగా పాడైన రోడ్లను మరమ్మతులు చేస్తున్నట్లుగా వివరించారు. నియోజకవర్గాల్లోని గ్రామాభి వృద్ధి జయంగా ఇప్పటికే 100 కోట్లతో రోడ్లను నిర్మిం చేందుకు నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్య మంత్రిని కలిసి అభ్యర్థించాననీ దానికి ఆయన సాను కూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలోవర్తనపల్లి కాశీ, పాలూరు వెంకటేశ్వర రావు, చెరుకూరి జగత్ సోమశేఖర్, పైబోయిన వెంకట్రామయ్య, గుండుమోగుల సురేష్,చేపల రమేష్, నల్లగంచు రాంబాబు, మట్టా రామకృష్ణ,ఆడబాల మురళీ,బైనపాలేపు ముఖేష్, కూచిపూడి రత్నాజీ,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# సామాన్యుడికి ఇసుక చేరువ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు

– చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు సోమవారం జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా ఇసుకపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అందుబాటులో లేనందున పొరుగు జిల్లాల నుండి జిల్లాకు తీసుకువచ్చి స్టాక్ చేసేందుకు అనువైన స్టాక్ పాయింట్లను,ఏజెన్సీలను గుర్తించాలన్నారు. స్టాక్ పాయింట్ లో వద్ద మినరల్ డీలర్స్ లైసెన్స్ లను ఏజెన్సీలకు జారీ చేసి ఇసుక సరఫరాకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాక్టర్స్, ఎడ్లబండ్ల ద్వారా గృహ అవసరాలకు ఇసుకను తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనుమతులను జారీ చేసిందని, తీసుకొని తీసుకెళ్లేందుకు ముందుగా సంబంధిత సచివాలయం నందు ఆన్లైన్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించడానికి ప్రభుత్వం ఒక యాప్‌ను రానున్న ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకురానున్నదని,యాప్‌వచ్చినవెంటనేకార్యకలాపాలను ప్రారంభించాలని సూచించారు. లోడింగ్ అన్లోడింగ్ లకు ఎటువంటి మిషనరీ



ఉపయోగించకూడదన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,ఆర్డీవోలు దాసిరాజు,కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిస్ట్రిక్ మైన్స్ అండ్ జియాలజీ శాఖ ఏడి ఇంచార్జ్ కె.వెంకటేశ్వర్లు,ఆర్టీవో పి.ఉమామహేశ్వరరావు,జిల్లా ఆర్డబ్ల్యుఎస్ అధికారిబి వి.నాగేశ్వరరావు, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి కె.గంగాధర్ రావు, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె .వెంకటేశ్వ రరావు, డిస్ట్రిక్ ఫెసిలిటేషన్ సెంటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య వార్తకు స్పందన - వెలిగిన వీధి దీపాలు



పాలకొల్లు,మేజర్ న్యూస్: పాలకొల్లు పట్టణంలో వీధి దీపాలు వెలగడం లేదని సూర్య దినపత్రికలో వార్తకు స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్ పార్థసారథి వెంటనే స్పందించి పట్టణంలో అన్ని ప్రధాన కూడలిలో ఉన్న ఎల్ఈడి బల్బులను వెలిగించే దిశగా ఆదేశాలు జారీ చేసి దీపావళి కాంతులు వెదజల్లే విధంగా అన్ని దీపాలు రిపేర్ చేస్తున్నారు,

## జెసితో డిఆర్ఓ,టిపి గూడెం ఆర్డీవో భేటీ



భీమవరం,మేజర్ న్యూస్: జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు సోమవారం టి.రాహుల్ కుమార్ రెడ్డిని పశ్చిమగోదావరి జిల్లా డిఆర్ఓగా మొగిలి వెంకటేశ్వర్లు, తాడేపల్లిగూడెం ఆర్డీవోగా ఖతీబ్ కౌసర్ భానో పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం వీరు ఇరువురు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఇరువురును అభినందించారు.

## మలేరియా సబ్ యూనిట్ అధికారి రాజ్ కుమార్ ఆకస్మిక మృతి



పాలకొల్లు,మేజర్ న్యూస్: నరసాపురం డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎం. రాజ్ కుమార్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. రాజ్ కుమార్ ప్రతి పిహెచ్ సి లోను డెంగ్యూ .మలేరియా పాజిటివ్ కేసులు ప్రబలిన వెంటనే తమ టీమ్ తొ వచ్చి సర్వే నిర్వహించి. స్ప్రేయింగ్ చేయించి. కేసులు పెరగకుండా ప్రజలకు అవగాహన కల్పించి. నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు పంపేవారు. ఈయన గత కొంతకాలంగా గుండెకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ విధులు నిర్వర్తించేవారు. ఆదివారం రాత్రి ఆకస్మికంగా గుండె నొప్పి రావడంతో పాలకొల్లు ప్రైవేట్ హాస్పిటల్లో ప్రథమ చికిత్స పొంది. భీమవరం ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందారు. ఈయనకి భార్య. ఇద్దరు కుమార్తెలు. ఒక కుమారుడు ఉన్నారు. ఉమ్మడి జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ రాజకుమార్ చాలా సౌమ్యుడని విధి నిర్వహణలో ఎప్పటికప్పుడు అలర్ట్ గా ఉండి తన బాధ్యతలను నిర్వర్తించేవారని. రాజకుమార్ ఆకస్మిక మృతి వైద్య సిబ్బంది అందర్నీ దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ డి ఎం ఓ డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్.ఏ ఎం ఓ.లు పి. శ్రీనివాసరావు. ఎం శ్రీనివాసరావు. లంకల కోడేరు పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ ప్రతాప్ కుమార్. డాక్టర్ నవ్య జీవన్. ఎలమంచిలి పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ స్వరూప్. వల్లూరు పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ వేణుబాబు. ఇతర పిహెచ్ సి వైద్యాధికారులు. సబ్ యూనిట్ అధికారులు కె.భాస్కర రావు. వైవి. లక్ష్మణరావు. వి.గోవింద రావు.ఎంపీ హెచ్ ఈ ఓ లు గుడాల హరిబాబు. ఏ.ఎస్.ఎన్ మూర్తి.ఎం.శివకుమార్. సూపర్వైజర్లు వైబాలచంద్రుడు. కె.సత్య నారాయణ. ఎస్ కె అమలేశ్వరావు. అన్నామని. స్వర్ణలత. పి హెచ్ ఎన్.ఎలిజబెత్. ఫార్మసిస్టు. ల్యాబ్ టెక్నీషియన్లు.హెల్త్ అసిస్టెంట్లు. ఏఎన్ఎంలు. ఎంఎల్ హెచ్ పిలు. ఆశా కార్యకర్తలు వీరవాసరంలో సబ్ యూనిట్ అధికారి రాజ్ కుమార్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

# డిఆర్వో ఉదయభాస్కరరావు సేవలు అభినందనీయం

## - జిల్లా కలెక్టర్,జేసి ప్రశంసలు



**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు నెల్లూరు జిల్లాకు డిఆర్ఓగా బదిలీపై వెళ్తున్న డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావును సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శాలువా కప్పి, పూల దండలు వేసి, బుద్ధుని ప్రతిమను బహుకరించి సన్మానించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా డిఆర్ఓగా వచ్చి కొద్ది నెలలు అయిన ఎన్నికల పనులు,జిల్లాలో వరదలు, విజయవాడ వరదలకు సహాయ కార్యక్రమాలు సమన్వయంలో సంవర్ధవంతంగా పనిచేశారన్నారు. బదిలీపై వెళ్లిన నెల్లూరు జిల్లాలో కూడా మంచి సేవలు అందించి గుర్తింపు పొందాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా యంత్రాంగం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మిగతా శాఖలను సమన్వయం చేసుకుంటూ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందించారు. ఎంత కాలం పని చేసాం అనేది కాదని,పని చేసిన కాలంలో మంచి సేవలు అందించడం ముఖ్యమన్నారు.ఈకార్యక్రమంలోకలెక్టరేట్ పరిపాలనఅధికారి హెచ్.నరేష్ చంద్రశేఖర్,డ్వామా పిడి డా.కేసిహెచ్ అప్పారావు,జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఆర్డిఎ పి.డి ఎం.ఎస్.ఎస్ వేణుగోపాల్ సూపరింటెండెంట్ రవికుమార్, కోఆర్డినేషన్ సెక్షన్ డిప్యూటీ తాహసిల్దార్ ఎం.సన్యాసిరావు, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేయాలి

## - అధికారులకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అందిన ధరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 238 ధరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ డి.పుష్పమణి, ఆర్డిఓ అచ్యుత అంబరీష్,డిఆర్డిఏపిడిఆర్.విజయరాజు,డిప్యూటీ కలెక్టర్లు, భాస్కరరావు, ముక్కంటిలతో కలిసి ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు.

- అందిన అర్జీల్లో కొన్ని -ఏలూరు నరసింహరావుపేటకు చెందిన అప్పారావు తమ వయస్సు 60 సంవత్సరాలు నడుస్తున్నదని ప్రభుత్వం అందిస్తున్న ఎన్.టి.ఆర్. భరోసాపెన్షన్‌ను తమకు అందించాలని కోరుతూ అర్జీఅందజేశారు. కొయ్యలగూడెం మండలం బయ్యవగూడెంకు చెందిన సోమ విజయ తమకు తెల్లరేషన్ కార్డు, వితంతు పెన్షన్ ను ఇప్పించమని కోరుతూ అర్జీ అందజేశారు.ద్వారకాతిరుమల మండలం గున్నంపల్లి గ్రామానికి చెందిన దీపిక రహదారి ఆక్రమణ కారణంగా ట్రాక్టర్లు, లారీలు సజావుగా రాకపోకలు సాగించడం కష్టమవుతుందని ఆక్రమణలు తొలగించి రహదారి సమస్యనుతీర్చాలని అర్జీఅందజేశారు. బుట్టాయి గూడెం మండలం అంతర్వేదిగూడెం గ్రామానికి చెందిన రమణ తమ వ్యవసాయ భూమికి ప్రభుత్వంవారు బోరువేయించి సర్వీసు ఇప్పించాల్సిందిగా కోరుతూ అర్జీని అందజేశారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సెక్షన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్





## - రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగముగా ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం మెడికల్ క్యాంపు ను ఇప్పటికే నిర్వహించారు. ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ప్రా రంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయముగా రక్త దానం చేసి ఎదుట వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అన్నారు. ఈ కార్యక్రమం లో రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజ్ ఏలూరు ఇంజనీరింగ్ కాలేజ్ సిఆర్ ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఆదిత్య కాలేజ్, పోలీస్ సిబ్బంది ఆటో సిబ్బంది పాల్గొని రక్తాన్ని దానం చేశారు. కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్ ఇప్పటికీ 18 సార్లు తన రక్తాన్ని ఇటువంటి కార్యక్రమంలో ఇచ్చినారు ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ కోరారు. పోలీస్ అధికారులు 42 మంది ఏలూరు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు 40 మంది రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు 15 మంది ఆదిత్య కాలేజి 15 మంది విద్యార్థులు సి ఆర్ ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఆరుగురు విద్యార్థులు విద్యార్థులకు, ఇతరులకు గుర్తించి వారికి ప్రశంసా పత్రములు పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా అందించబడుతుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వివరించారు. ఈ రక్తదాన శిబిరానికి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు, ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ఎస్ శేఖర్,ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, బి.ఆది ప్రసాద్ ,ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ గారు, ఆర్.ఐ పవన్ కుమార్, రెడ్ క్రాస్ డాక్టర్లు ఆర్ ఎస్ ఆర్ కే వర ప్రసాదరావు డాక్టర్ స్పందన పిఆర్ఓ కేవి రమణ ఏలూరు గవర్నమెంట్ హాస్పటల్ నుంచి జిసంధ్య జి జయలక్ష్మి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

# ముదినేపల్లిలో భారీ అన్నసమారాధన





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ముదినేపల్లి రెవెన్యూ కార్యాలయ సమీపంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పలువురు నాయకులు విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం నిర్వహించినమహాఅన్నసమారాధననువడ్డనచేసి ప్రారంభించారు. ఈ అన్నసమారాధనలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులురెవెన్యూ ప్రాంగణంలో అన్న సమారాధనకు విస్తృత ఏర్పాట్లు చేశారు. మండలంలో పలు ప్రాంతాల నుండి భక్తులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో బొర్రా చలమయ్య ,జాస్తిబాబు రాజేంద్రప్రసాద్,మోట్రు ఏసుబాబు,పరసా ఏడుకొండలు,కోమటి విష్ణువర్ధన్,ఆలయకమిటీ సభ్యులు పామర్తి సత్యనారాయణ,సాక్షిసాయిబాబు,దివిసతీష్,మరడాని సత్యనారాయణ, జన్ను వీరయ్య,కటికలరామయ్య, కమ్మెల రాజశేఖర్, అనగానిసీతయ్య,రెడ్డికృష్ణ,పెయ్యేటిసూర్య,అర్చకులు శివారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఆర్ఓ

## - జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విశ్వేశ్వరరావు





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారిగా నియమితులైన వి.విశ్వేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వారిని డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా రెవిన్యూ అధికారిగాబాధ్యతలు చేపట్టిన వి.విశ్వేశ్వరరావుకు అభినందనలు తెలియజేశారు. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్‌చైర్మన్‌గా పనిచేసిన వి.విశ్వేశ్వరరావు ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారిగా నియమితులైనారు.

# జనసేన నాయకులపై టిడిపి నేతల వ్యాఖ్యలు గర్హనీయం



**ఏలూరు,మేజర్ న్యూస్:** దెందులూరు నియోజకవర్గంలో కొందరు టిడిపి నాయకులు జనసేన పార్టీ నాయకులను టార్గెట్ చేస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని,వీరిపై చర్యలు తీసుకోవాలంటూ కలెక్టరేట్ వద్ద దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల శ్రీపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పైన అదేవిధంగా జనసేన పార్టీ ఇన్చార్జి ఘంటసాల వెంకటలక్ష్మి పైన అవాకులు చవాకులు తో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని,చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు నాయకులు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని, కనీసం తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా టిడిపి నాయకుడు చేసిన వ్యాఖ్యలను ఖండించలేదని తెలిపారు. ముందు ముందు ఇటువంటి సంఘటనలు జరగకుండా టిడిపి నాయకులు తగు చర్యలు తీసుకోకపోతే జనసేన పార్టీ తరఫున మరింత తీవ్రంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# జిల్లా కలెక్టర్ చొరవతో దివ్యాంగుడి కల నెరవేరిన వేళ






**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చొరవ, లైన్స్ క్లబ్ సౌజన్యంతో ఒక దివ్యాంగుడి కల నెరవేరింది. తాడేపల్లిగూడెం నివాసి,డిగ్రీ చదువుతున్న కోటిపల్లి సాయిబాబు ఈనెల7న పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం జిల్లా కలెక్టరేట్ నందు జరిగిన “మీకోసం” కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుంటూ తాడేపల్లిగూడెం ప్రగతి కళాశాల నందు డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుచున్నానని 90 శాతం పైగా వికలాంగత్వం కలిగి ఉన్నానని రూ.15వేలు మంజూరు చేయవలసిందిగా కోరుతూ, వికలాంగత్వం కారణంగా ఇంటి నుండి కాలేజీకి వెళ్లి రావడం కష్టంగా ఉందని, దివ్యాంగులు వినియోగించే మోటార్ సైకిల్ ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్‌ను మౌఖికంగా అభ్యర్థించడం జరిగింది. రవాణా సౌకర్యం లేని కారణంగా ఒక విద్యార్థి చదువు ఆగిపోకూడదనే ఆలోచన చేసిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ విషయాన్ని లైన్ సిహెచ్ కృష్ణంరాజుకు తెలియజేయగా లయన్స్ క్లబ్ నుండి రూ.1.20 లక్షలను సమకూర్చి హొండా యాక్టివా అట్లేట్ త్రీచక్రవాహనాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంకు తీసుకువచ్చి జిల్లా కలెక్టర్ చే సాయిబాబాకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా దివ్యాంగుడు సాయిబాబా జిల్లా కలెక్టర్‌కు,లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం అనంతరం లైన్ సిహెచ్.కృష్ణంరాజు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మూర్తి రాజుల సేవా కార్యక్రమాలను మెచ్చి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వశిష్ట సమావేశ మందిరం నందు వీరుఇరువురికి శాలువాను కప్పి, పూలమాలలు వేసి సన్మానించి,అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, గ్లోబల్ సర్వీసెస్ కోఆర్డినేటర్ లైన్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు,లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పి.మూర్తిరాజు,సెక్రటరీ జి.ఎంకృష్ణారావు, డైరెక్టర్ కె.రామచంద్రరావు, ఒమిక్స్ నెక్ట్స్ జెన్ లేబరేటరీ సీఈవో కొమ్ముల మురళీకృష్ణ, వెస్ట్ బెర్రీ స్కూల్ డైరెక్టర్ ఎన్.మహేష్ కుమార్ వర్మ, లైన్స్ ప్రతినిధులు పెద్దిరాజు,పి.గణేష్‌బాబు, సుభద్రాదేవి, సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ్యవర్ తిరువది చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నందు సోమవారం ఉదయ్యవర్ తిరువది చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని కలిసి ట్రస్ట్ కార్యక్రమాలను వివరించారు.భారత అభ్యుత్తాన మంగళ యాత్ర’ పేరిట ఉత్తర భారతదేశం నుండి దక్షిణ భారతదేశంలో వరకు ఉన్న జిల్లాలలో పర్యటిస్తూ ఆయా జిల్లాలలో ప్రముఖంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారికి ట్రస్టు ద్వారా సహాయం చేయాలనే లక్ష్యంతో ఉన్నామని జిల్లా కలెక్టర్‌కు ట్రస్ట్ సభ్యులు వివరించారు. జిల్లాలో మీ దృష్టిలో ఉన్న వాస్తవంగా ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థులకు విద్య, వైద్యం, హాస్పటల్స్ లో మౌలిక సదుపాయాలు, తల సేమియా బాధితులకు రక్త మార్పిడి, వ్యక్తిగత ఇబ్బందులు, తదితర విషయాలలో మా ట్రస్టు ద్వారా సహాయం చేయడానికి ముందున్నామని అన్నారు.

ట్రస్ట్‌కు ఎటువంటి విరాళాలు సేకరించడం లేదని, బయటి వారు విరాళాలు ఇచ్చిన కూడా తీసుకోమని, ట్రస్టులో సభ్యులుగా ఉన్న సుమారు 500 మంది అందించే నగదును,సహాయం కోరిన వారికి వివిధ రూపాల్లో సహాయాన్ని చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా



జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మీ అందర్నీ చూస్తుంటే 80 ఏళ్ల వయసు పైబడి ఉన్నారని, వివిధ రాష్ట్రాల నుండి సభ్యులుగా ఉండడం,ఈ వయసులో వివిధ వాతావరణలను తట్టుకుంటూ భారతదేశం మొత్తం తిరిగి సహాయం చేయాలనే మీ సంకల్పానికి అన్ని వర్గాల ప్రజలు తరఫున నా ధన్యవాదాలు తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 14 మంది బృందం సభ్యులకు జిల్లా కలెక్టర్ పళు ళ్ళ,తాంబూలాన్ని అందజేసి సత్కరించారు.

# 8 నుండి 15 వరకు జరిగే ప్రజా పోరు యాత్రలను జయప్రదం చేయండి

### – సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం




**ఏలూరు,మేజర్ న్యూస్:** నవంబర్ 8 నుండి 15వ తేదీ వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ‘ప్రజాపోరు’యాత్రల ప్రచారోద్యమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం పిలుపునిచ్చారు.స్థానిక పవరుపేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి తెల్లం రామకృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో పలు ప్రజా సమస్యలపై తీర్మానాలు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా విచ్చేసిన సీతారాం మాట్లాడుతూ నవంబరు 8 నుండి 15 వరకు ప్రచారోద్యమం నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని అందులో భాగంగా జిల్లాలో నవంబరు 8 నుండి 14 వరకు “ప్రజాపోరు” పేరుతో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించాలని,15వ తేదీన అన్నిమండల తాహశీల్దార్ కార్యాలయాలు, మున్సిపల్ ఆఫీసుల వద్ద ధర్నాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈప్రజా పోరు యాత్రలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక చర్యలను ఖండిస్తూ, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా, పెట్రోల్, డీజిల్, రిటైల్ ధరలు తగ్గించాలని, నిరుద్యోగం, మౌళిక సేవల ప్రవేటీకరణను వ్యతిరేకించాలని, మహిళలపై, బాలికలపై లైంగిక దాడులు, నేరాలను అణిచివేసేందుకు చర్యలు చేపట్టాలని, జమిలి ఎన్నికల ప్రతి పాదనను వ్యతిరేకించాలని, విశాఖ ఉక్కుపరిరక్షణ ,పోలవరం నిర్వాసితుల, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం నిధులు కేటాయించాలని కోరుతూ జరుగుతున్నాయన్నారు. సిపిఎం పార్టీ అధ్వర్యంలో జరిగే ఈ ప్రజాపోరు యాత్రలను ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ కూటమి అధికారంలోకి వచ్చాక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.ఎన్.వి.డి. ప్రసాద్, ఆర్. లింగరాజు, పి. కిషోర్, ఎం. నాగమణి, జి.రాజు మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యులు గుడిపాటి నరసింహారావు, పి.రామకృష్ణ, ఎం. జీవరత్నం, ఎ. ఫ్రాన్సిస్, కె.శ్రీనివాస్, పి.మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 31 నుండి అర్హులైన లబ్ధిదారులకు ఉచిత సిలిండర్లు



**భీమవరం,మేజర్ న్యూస్:** తెల్లరేషన్ కార్డు ప్రామాణికంగా అర్హులైన లబ్ధిదారులకు ఉచిత సిలిండర్ ఈ నెల31 నుండి అమలు కానున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లాలో 6,21,626 ఎల్పిజి కనెక్షన్లు ఉన్నాయని,కాని ఎల్పిజి కనెక్షన్,తెల్ల రేషన్ కార్డు కలిగి ఆధార్‌తో అనుసంధానమైన అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది అన్నారు. సంవత్సరానికి 3 సిలిండర్లు చొప్పున ఉచితంగా సరఫరా చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. అర్హుల జాబితాను ఇప్పటికే గుర్తించడం జరిగిందని, అర్హత మేరకు సిలిండర్లను ప్రతి ఏటా ఏప్రిల్ 1వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణించి ప్రతి 4 నెలల కాలానికి ఒక సిలిండర్ చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు.

ఈ సంవత్సరానికి అక్టోబర్ 29 నుండి బుకింగ్ ను ప్రారంభించడం జరుగుతుందని,ఈ నెల 31న డెలివరీ అయితే మాత్రమే సబ్సిడీ వర్తిస్తుందని, దీనికి అనుగుణంగా లబ్ధిదారుడు సిలిండర్ను బుక్ చేసుకుని పొందాల్సి ఉంటుందన్నారు. సిలిండర్ మొత్తం నగదును ముందుగా చెల్లిస్తే తదుపరి 48 గంటల్లో లబ్ధి లబ్ధిదారుని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

# పేదలందరికీ ఉచితంగా ఏడాదికి 3 సిలిండర్లు

### – జిల్లా జాయింట్ కలక్టర్ ధాత్రి రెడ్డి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో అర్హులైన పేద కుటుంబాలకు ఈ నెల 31 నుండి ఉచితగ్యాస్ సిలిండర్ పంపిణీ అమలు కానున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అర్హులైన పేద కుటుంబముల వారికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్‌లు ఉచితంగా అమలుచేసే కార్యక్రమాన్ని శ్రీకాకుళంజిల్లాలోరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారన్నారు.ఈ పథకం క్రింద అర్హులను గుర్తించేందుకు ఆధార్ నెంబరు,రేషన్‌కార్డు నెంబరు,ఆధార్ నెంబరుతో లింకు చేయబడిన బ్యాంకు ఖాతా (ఎకౌంటు) నెంబరు,గ్యాస్ కనెక్షన్ నెంబరుతో కూడిన సమాచారం కలిగి వుండాలన్నారు.ఈ సమాచారం కలిగి ఉన్న లబ్దిదారుల జాబితా సంభందిత ఆయిల్ కంపినీలు,గ్యాస్ ఏజీన్సీల వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ పథకం క్రింద ప్రయోజనం పొందగోరే లబ్దిదారులు తమ గ్యాస్ ఏజెన్సీ నందు గ్యాస్ కొరకు బుకింగ్ చేసి గ్యాస్ ధర గ్యాస్ ఏజెన్సీ వారికి మొదట చెల్లించవలసియుంటుందని,పిమ్మట సదరు లబ్ది దారుడు అర్హులు అయినచో వారి మొబైల్ నెంబరుకు ఒక మెసేజ్ వస్తుందన్నారు.

మెసేజ్ వచ్చిన లబ్దిదారునకు తాము ఇదివరలో గ్యాస్ ఏజెన్సీ వారికి చెల్లించిన మొత్తము పైకం తిరిగి రెండు రోజుల్లో లోగా వారి బ్యాంకు ఖాతా నందు జమ అవుతుందన్నారు. ఈ పథకం క్రింద మొదటసారి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందగోరు లబ్దిదారులు ఈ నెల 29 నుండి 31 వరకు తమ గ్యాస్ ఏజెన్సీ వద్ద బుకింగ్ చేసుకోవాలన్నారు. 5మాసాల్లో ఏ రోజైన బుకింగ్ చేసుకొనవచ్చున్నారు. కావున లబ్దిదారులు ఎవరు గ్యాస్ బుకింగ్ కొరకు ఆందోళన చెందవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు.

అర్హత మేరకు సిలిండర్లను ప్రతి యేడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు ఆర్ధిక సంవత్సరంగా పరిగణించి ప్రతి నాలుగు నెలల కాలానికి ఒక సిలిండరు చొప్పున అందజేయండ జరుగుతుందన్నారు.

# ఆశ్రం ఆసుపత్రి ఉచిత బస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయం





## - ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు,మేజర్ న్యూస్:** పేదవారికి మెరుగైన వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఆశ్రం) ఆధ్వర్యంలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించారు. మన ఆశ్రం ః మన ఆరోగ్యం పేరుతో పేద రోగులకు ఉపయుక్తంగా ఏలూరులోని వివిధ ప్రాంతాల మీదుగా మల్కాపురంలోని ఆశ్రం హాస్పిటల్ వరకు ఆశ్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత బస్సు సర్వీసును ఎమ్మెల్యే చంటి ప్రారంభించారు. ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చంటికి తొలుత ఆశ్రం ఉద్యోగ, సిబ్బంది ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రం ఆసుపత్రి ఆధ్వర్యంలో మెరుగైన వైద్యసేవలతో పాటూ, దూర ప్రాంతాల ప్రజలు, రోగుల సౌకర్యార్థం ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించడం అభినందనీయమన్నారు.

- బస్సుల రూట్ వివరాలు -అందులో మొదటి రూట్ తంగెళ్ళమూడి నుండి ప్రారంభమై అశోక్‌నగర్, కొత్త బస్టాండ్, ఫైర్ స్టేషన్ మీదుగా ఆశ్రం హాస్పిటల్ వరకు, రెండవ రూట్ పెదపాడు నుండి పాతబస్టాండ్ మీదుగా ఆశ్రం వరకు నడపడం రోగులకు ఎంతో ఉపయుక్తమన్నారు. ఉచిత బస్సు ద్వారా ఒక్కోరూట్‌లో రోగులను తీసుకెళ్ళి, తిరిగి వారి స్థానాలకు చేర్చే విధంగా ఏర్పాటు చేసిన ఆశ్రం యాజమాన్యం నిర్ణయం అభినందనీయమని ఎమ్మెల్యే చంటి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రం సీఈవో హనుమంతరావు, టిడిపి నాయకులు నెరుసు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విమోచకుడు పిలుచుకున్నాడు ప్రార్ధన మందిరం ప్రారంభం



**ఏలూరు,మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కాలనీ 16 రోడ్డులో 'విమోచకుడు పిలుచుచున్నాడు' నూతన ప్రార్ధన మందిరం ప్రారంభోత్సవానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ 13వ డివిజన్ ఇంచార్జ్ మెరుగుమాల శ్రీనివాసరావు టిడిపి నాయకులు మహమ్మద్ దావూద్‌లను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించిన ది రెడిమర్ కాల్స్ చైర్మెన్ పి మధు కుమార్, మాల మహాసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమెల్లి శంకర్,పి గిరి తదితరులు పాల్గొన్నారు .

# బాణాసంచా దుకాణాలు తనిఖీ చేసిన త్రీ టౌన్ సిఐ



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక ఇండోర్ స్టేడియం నందు బాణాసంచా విక్రయాల దుకాణాల ఏర్పాటులను తనిఖీ చేసిన త్రీ టౌన్ సిఐ కోటేశ్వరరావు. బాణాసంచా విక్రయాల దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని షాపు యజమానులకు త్రీ టౌన్ పోలీస్ సిబ్బంది సూచించారు.

# చికెన్ వ్యర్థాలు తరలిస్తున్న 5 వాహనాలు స్వాధీనం



**పెదపాడు,మేజర్‌న్యూస్:** చేపల చెరువులకు చికెన్ వ్యర్థాలను ఆహారంగా వేస్తూ ఇటు పర్యావరణానికి అటు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే వారిపై జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై పెదపాడు ఇన్చార్జి ఎస్ఐ కట్టా శారదా సతీష్ మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ఎస్ఐకి రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో వసంతవాడ 2,తోటగూడెం 1,పెదపాడు 1గుడిపాడు 1గ్రామములలో 5 ట్రక్కు లలో చికెన్ వ్యర్థాలను చేపల చెరువులకు సరఫరా చేస్తున్నటువంటి వాహనాలు అదుపులోనికి తీసుకున్నారు.డ్రైవర్లు, యజమానులు చేపల చెరువుల యజమానులపై చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. వాహన యజమానులపై డ్రైవర్ల పై కేసులు నమోదు చేసి చికెన్ వ్యర్థాలను చేశారన్నారు

# నైపుణ్య గణన,శిక్షణ కార్యక్రమం

## - జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు,మేజర్ న్యూస్:** నవంబర్ మొదటి వారం నుండి జిల్లాలో నైపుణ్య గణన (స్కిల్ సెన్సెస్) చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నైపుణ్య గణన దేశంలోనే తొలిసారి రాష్ట్రంలో చేయబోతున్న ఒక గొప్ప ప్రయత్నమని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 29వ తేదీన ఉదయం 10:30 గంటలకు సెయింట్ జేవియర్స్ స్కూల్ ఎదురుగా ఉన్న జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్, ఏలూరు నందు జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు,దీని కోసం మాస్టర్ ట్రైనర్ల ఎంపిక ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలం ,మున్సిపాలిటీ నుండి ఎంపికైన ఇద్దరు సిబ్బందికి శిక్షణ ఇస్తారు,పూర్తి స్థాయి శిక్షణ అనంతరం వారంతా మండల, మున్సిపాలిటీ స్థాయిలలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో తమ గ్రామ, వార్డ్ సచివాలయం లోని మొత్తం సిబ్బందికి స్కిల్ సెన్సస్ కోసం శిక్షణ ఇస్తారని సంబంధిత వివరాలు నైపుణ్యం అనే అప్లికేషన్ (యాప్) ద్వారా సేకరిస్తారన్నారు. ఈ గణన పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, జిల్లా ఉపాధి అధికారిని నోడల్ అధికారులుగా నియమించామని, సచివాలయ సిబ్బందిని ఇందులో భాగస్వాములుగా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# డిశంబరు 14 వరకు లెటర్ రైటింగ్, జాతీయ స్థాయి లేఖ రచన పోటీలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** డాయి అఖర్ లెటర్ రైటింగ్ పోటీలు జాతీయ స్థాయి లేఖ రచన పోటీలు ఈనెల 26 నుండి డిశంబరు 14 వరకు నిర్వహిస్తున్నట్లు ఏలూరు డివిజన్ సత్రంపాడు పోస్టాఫీసు సూపరింటెండెంట్ ఎస్.శ్రీకర్ బాబు తెలిపారు. ఈ పోటీలు 'ది జాయ్ ఆఫ్ రైటింగ్: ఇంపార్టెన్స్ ఆఫ్ లెటర్స్ ఇన్ ఎ డిజిటల్ ఏజ్" అనే అంశం పై ఎన్వలప్ కవర్,ఇన్ ల్యాండ్ లెటర్ కార్డ్ విభాగంలో జరుగును. 18 ఏళ్ళలోపు వారికి,18 ఏళ్ళు పైబడిన వారికి విడివిడిగా రాష్ట్ర ,జాతీయ స్థాయిల్లో పోటీలు నిర్వహించబడును. జాతీయ స్థాయి బహుమతులు మొదటి బహుమతి రూ.50,వేలు, రెండవ బహుమతి రూ.25,వేలు,మూడవ బహుమతి రూ.10,వేలు,రాష్ట్ర స్థాయిల బహుమతులు మొదటి బహుమతి రూ.25,వేలు,రెండవ బహుమతి రూ.10,వేలు,మూడవ బహుమతి రూ.5,వేలు, ఎన్వలప్ కవర్ కేటగిరి కింద 1000 పదాలకు మించని పరిమితి లో సాధారణ ఎ-4 సైజు కాగితం పై లేదా ఇన్ ల్యాండ్ లెటర్ కార్డ్ వర్గానికి 500 పదాలకు మించని పద పరిమితిలో ఇన్ ల్యాండ్ లెటర్ కార్డ్ లో లేఖ రాయవచ్చు. చేతితో రాసిన లేఖలు మాత్రమే ఆమోదించబడతాయి. డిసంబర్ 14 తరువాత పోస్టు చేసిన లేఖలు ఆమోదించ బడవు. ఈ పోటీల నిమిత్తం కావలసిన స్టేషనరి అన్ని పోస్టాఫీసుల్లో అందుబాటులో ఉంచడమైనది ఈ పోటలో ఏలూరు డివిజన్‌లో ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్లల్లో అర్హులైన విద్యార్థులు పాల్గొనవల సినదిగా విజ్ఞప్తి చేశారు.

# ఉమ్మడి జిల్లా ఎన్జీవో నాయకులతో నర్సింగ్ అసోసియేషన్ నేతల భేటీ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో రాష్ట్ర నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న యం. దయావతమ్మ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగానల్లమిల్లి బేబీ ఉమ,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా ఎన్నికైన సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ కార్యదర్శి నెరుసు రామారావు ను మర్యాద పూర్వకంగా కల్సి పుష్పగుచ్ఛం ఇచ్చిన జిల్లా నర్సింగ్ అసోసియేషన్. ఈ కార్యక్రమంలో జిల్లా నర్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి.ఎం. లీలారాణి,రూత్ రికెట్స్, హెడ్ నర్సులు,స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చోడగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నర్సింగ్ ఎన్నికల విషయంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు కెవి శివా రెడ్డి,ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తమ నాయుడుఎన్జీఆర్ జిల్లా అధ్యక్షుడు ఏ.విద్యా సాగర్,అన్ని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రణాళికా బద్ధంగా,సజావుగా నిర్వహించేలా చేసి ఏపీ ఎన్జీవో సంఘం మద్దతు ఇచ్చిన రాష్ట్ర నర్సుల సంఘం గెలిచేలా చేసారని తెలిపారు.

# ఎస్‌విఆర్‌కె శ్రీ వైష్ణవి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇప్పించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** విద్యా సంస్థల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసినటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి ఎస్‌విఆర్‌కె కరస్పాండెంట్ పి. మురళీమోహన్ పై చర్యలు తీసుకుని సర్టిఫికెట్లు ఇప్పించాలని కోరుతూ విద్యార్థులు సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు కాకినాని మాట్లాడుతూ ఒక్కొక్కరుగా బాధితులు బయటకు వచ్చి అధికారులకు ఫిర్యాదు చేశారని అన్నారు. కరణం రామ సత్య నూకరాజుఇల్లపు దుర్గారావు అనే విద్యార్థులు 2020-2021 సంవత్సరంలో అపోస్‌లో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. ఇద్దరి వద్దన ఎనిమిది వేల రూపాయలు కట్టించుకుని ఇప్పటికీ కూడా సర్టిఫికెట్ ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.

క్రాంతి లతా అనే విద్యార్థి నాగార్జున యూనివర్సిటీ డిస్టెన్స్ లో డిగ్రీ కట్టగా ఆ విద్యార్థిని పరీక్ష రాయించకుండా 3 సంవత్సరాలు గడిపి 4000 రూపాయలు కట్టించుకుని ఇప్పటి దాకా పరీక్ష రాయించకపోగా 4000 రూపాయలు తిరిగి ఎటువంటి సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారని నాని తెలిపారు. ఎస్‌విఆర్‌కె శ్రీ వైష్ణవి విద్యాసంస్థల గుర్తింపు రద్దుచేసి విద్యార్థులు భవిష్యత్తు కాపాడాలని నాని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు ఎం. క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై చొరవ చూపాలి

**– అధికారులకు రాష్ట్ర మంత్రి పార్ధసారధి ఆదేశం**
**– రూ. 10 లక్షలతో 2 సిసి రోడ్లు మంజూరు**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక చొరవచూపాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారధి తెలిపారు. నూజివీడు రూరల్ మండలం పోతిరెడ్డిపల్లిలో సోమవారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారంపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి గ్రామంలో రూ. 10 లక్షలతో 2 సిసి రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యుత్ స్థంభాల ఏర్పాటుపై సంబంధిత డిఇ తో మాట్లాడి వారంరోజుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామస్థులు కోరిన చేతిపంపు విషయంపై ఆయన స్పందిస్తూ పంపు ఎక్కడ వేయాలి తదితర వివరాలను యంపిడివోకు అందజేస్తే పంపు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సమీపంలోని అట్ల ఫ్యాక్టరీ నుంచి వచ్చే విషపూరితమైన నీరు చెరువులో కలుస్తోందని వచ్చిన ఫిర్యాదుపై మంత్రి స్పందిస్తూ సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఆర్డిఓ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నోటీసులు జారీ చేస్తారని తెలిపారు. ఇకపై ఫ్యాక్టరీలో నీటిని శుద్ధిచేసే యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని, శుద్ధిచేసిన నీటిని మాత్రమే బయటకు వదలాలని ఆయన స్పష్టం చేశారు. అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ పడపర ప్రాంత రోడ్డు సమస్యను స్థానిక తహశీల్దారు, విఆర్‌ఓలు పరిశీలించి సమస్య పరిష్కరిస్తారని ఆయన చెప్పారు. ఎస్సీ స్మశానవాటికి కు సంబంధించిన రహదారి విషయంపై మంత్రి స్పందిస్తూ ఇందుకు సంబంధించిన 29 సెంట్ల భూమి విషయంపై జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడతానని అదే విధంగా స్థానికంగా ప్రత్యమ్నాయ చర్యలకోసం కూడా చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో తహశీల్దారు బి.సుబ్బారావు,స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి

**– ఆపదలో ఉన్న వారిని కాపాడండి : సిఐ రవికుమార్**





**కైకలూరు,మేజర్ న్యూస్,**అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగముగా జిల్లా ఎస్పీ ఆదేశాలతో కైకలూరు రూరల్ సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రవికుమార్ తమరక్తాన్ని ఇటువంటి సందర్భాల్లో ఇప్పటికి 18సార్లు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయటం అంటే చాలా గొప్ప విషయం అని రక్తదానం చేయడం వలన ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని అటువంటి అపోకులకు గురి కావద్దని ప్రతి ఒక్కరు రక్తదానం చేయటం వలన ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయటం వలన హిమోగ్లోబిన్ శాతం రక్తంలో పెరుగుతుందని ఒక్కరు రక్తదానం చేస్తే ముగ్గురికి ప్రాణదానం చేసిన వాళ్ల అవుతారని తెలిపారు.ఈ శిబిరంలో 25 యువకులుతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంపై సిబ్బందికి శిక్షణ



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలం లోని చిట్టవరం రైతు సేవా కేంద్రంలో సేంద్రీయ/ప్రకృతి వ్యవసాయం వరిలో మేలైన యాజమాన్య పెద్దతులపై వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణనిచ్చారు. సోమవారం జరిగినఈ కార్యక్రమంలో డిపి యం నూకరాజుమాట్లాడుతూ సెంద్రీయ వ్యవసాయం గుర్చి,ప్రకృతి లో లభించే వనరులతో పంటసాగు చేయడము ద్వారభూమికి ,మానవమనుగడకుచాలమేలు కలుగుతుందని అన్నారు.రైతులెందరకి సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కలిగించాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలియ చేసారు. ఏడి ఈ అనిలి కుమారి మాట్లాడుతొ౦వరిలో మేలైన యాజమాన్య పద్దతులపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ,ఎలమంచిలి వ్యవసాయ అధికారులు. యం శామ్యూల్ జాన్సన్, సిహెచ్ దేవి, ఎ.ఇ.ఓ లు వి.ఎ.ఎ.లు, వి. హెచ్.ఎలు, ఎం.పి.ఇ.ఓలు సేంద్రీయ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాకు ప్రాధాన్యతనివ్వాలి - కమీషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలో త్రాగునీటి సరఫరాను అధిక ప్రాధాన్యతగా తీసుకోవాలని, ఎక్కడై నా సాంకేతిక సమస్యల వలన పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేయలేని సమయాల్లో యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేపట్టి, ఆయా ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఆదర్స్ కాలనీ, తదితర ప్రాంతాల్లో పర్యటించి త్రాగునీటి సరఫరా, పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆదర్స్ కాలనీలో పర్యటించిన సమయంలో గత కొన్ని రోజులుగా లైట్స్. త్రాగునీటి సరఫరా సక్రమంగా జరగడంలేదన్న స్థానికుల ఫిర్యాదు మేరకు ఇంజినీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలోఎర్ర శ్రీనివాస్. సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్,సానిటరి మేస్త్రి.రాజు,కిషోర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారులకు వలలు,పడవలు సబ్సిడీపై ఇవ్వాలి

**– మంత్రి అచ్చెన్నానాయుడుకి వినతి**



**కైకలూరు,మేజర్ న్యూస్:** కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్. ఆదేశాల మేరకు.గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేపలు వేటాడే మత్స్యకార ,లైసెన్సులు మీద ఎదురు గెడలు ,వలలు, పడవలు,టూ వీలర్స్ వెహి కల్స్,ఫోర్ వీలర్ వెహికల్స్ 90శాతం సబ్సిడీ మీద ఇచ్చారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో మళ్లీఇప్పుడు మత్స్యకార. లైసెన్స్ మీద అర్హులైన ప్రతి ఒక్కరికి పునరుద్ధరించాలని. రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి అచ్చం నాయుడుని కలిసి వినత పత్రం అందజేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వడ్డీ సాధికారిక కన్వీనర్ బలే ఏసు రాజు ఆయన మాట్లాడుతూ గతంలో కొల్లేరు ప్రాంతంలో మత్స్యకారులకు ప్రభుత్వం లైసెన్సులు మంజూరు చేయటంతో చేపలని వేటాడుకొని జీవనం సాగించే వారిని మళ్లీ ఇప్పుడు అదే విధంగా లైసెన్సులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కుంతీదేవి ఊరేగింపు



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:మండలంలోని గ్రామ గ్రామాలలో కుంతీదేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ద్వారకా తిరుమల లోని అంబేద్కర్ సెంటర్ నుండి అమ్మవారిని ముందుగా వివిధ పుష్ప అలంకరణలతో అలంకరించిన ట్రాక్టరుపై అమ్మవారినిఉంచి కోయ నృత్యలు,గరగ నృత్యాలు,వివిధ అమ్మవార్ల వేషధారణలు,తీన్మార్ డబ్బులు,డిజె సౌండ్ సిస్టం తో కుర్రవాళ్ళ కేరింతలతో అమ్మవారిని గ్రామ పుర వీధులలో ఊరేగింపు గా బయలుదేరారు. ముందుగా యిమ్మడి రత్నాజీ,యిమ్మడి నాగబాబు,గువ్వల మావుళ రావు, కుల పెద్దలు వాహనం ముందు హారతిలిచే టెంకాయ కొట్టి వాహనాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అందుగుల రాము,దుర్గారావు, పెనుమాలపూర్ణ,రామకృష్ణ,తుమ్మలఅచ్చయ్య,ఊర్ల శ్రీను,కోయ గూర రవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పశుగణన సర్వే

**– మాన్యువల్ బుక్ ఆవిష్కరణ**
**– సర్వే సిబ్బందికి కిట్స్ పంపిణీ**
**– మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మంత్రి కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా పశుగణన మాన్యువల్ బుక్కు ను ఆవిష్కరించి,సర్వే సిబ్బందికి కిట్స్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ నెల 25 నుండి ఫిబ్రవరి 28,2025 వరకు నిర్వహించే పశుగణన సర్వేనుఅధికారులు,సిబ్బంది సమన్వయం తో నిర్వహించి పాడిపశు రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు. జనాభా లెక్కింపు ఎంత అవసరమో పశుగణన లెక్కింపు కూడా అంతే ముఖ్యం అన్నారు. మూగజీవాలు అయిన గేదెలు,ఆవులు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, పోనీస్, గాడిదలు, మిధిన్స్, యాక్స్,కంచర గాడిడలు, ఒంటెలు, ఏనుగులు,కుక్కలు, కుందేళ్ళు అలాగే పక్షిజాతుల వివరాలను కూడా ఈ పశుగణనలో సమాచారం సేకరించాలని అన్నారు. ప్రతి ఇంటిని సర్వేచేసినప్పుడు పశుగణన స్టిక్కరును సిబ్బంది అతికించుతారని, సర్వే పూర్తయ్యే వరకు ఆ స్టిక్కరును తొలగించవద్దని ఆయా రైతులను మంత్రిరామానాయుడు కోరారు. ఈబుక్లెటు ఆవిష్కరణలో పశుసంవర్ధకశాఖ సహాయసంచాలకులు సి.మల్లేశ్వర రావు, పి.దయాకర్ జాన్సన్, మండల పశుసంవర్ధక శాఖ అధికారులు పి.చంద్రశేఖర రెడ్డి, పి.వరప్రసాదు, పశుగణన సర్వేసిబ్బంది,పశు సంవర్ధకశాఖ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.